## క్లుప్తంగా

### సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

**భువనగిరి :** మధ్యాహ్న భోజన వంట కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించనున్న సమ్మెకు సంబంధించిన పోస్టర్‌ను మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు ముంతాజ్‌బేగం, కృష్ణ, సంధ్య, లక్ష్మి, నిర్మల, సు వర్ణ, స్వరూప, అనసూర్య, సునీత పాల్గొన్నారు.

**మహా ధర్నా వాల్ పోస్టర్..**

**వలిగొండ :** ఈ నెల 22న హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద కల్లు గీత కార్మికుల ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా ధర్నాకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను మంగళవారం ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మద్దెల రాజయ్య,పబ్బతి మల్లేశం, పలుసం స్వామి, శంకరయ్య, పబ్బు ఉపేందర్, స్వామి, అంజయ్య, మారయ్య, నర్సింహ, పురుషోత్తం పాల్గొన్నారు.

### బీజేపీ ఆధ్వర్యంలో మట్టి సేకరణ



కాటేపల్లిలో మట్టి సేకరిస్తున్న నాయకులు

**మోటకొండూర్:** మండలంలోని కాటేపల్లి, చందేపల్లి గ్రామాల్లో బీజేపీ ఆధ్వర్యంలో నా మట్టి – నా దేశం కార్యక్రమంలో భాగంగా మంగళవారం మట్టి సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి పీసరి తిరుమలరెడ్డి, జోరుక ఎల్లేష్, పన్నాల చంద్రశేఖర్‌రెడ్డి, బాలరాజుగౌడ్, దాసం నాగరాజు, మహిపాల్ పాల్గొన్నారు.

### బీఆర్‌ఎస్‌లో చేరిక

**వలిగొండ :** మండలంలోని ఆరూర్‌లో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు మంగళవారంమాజీ ఎంపీటీసీ చిట్టెడి జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో వేముల ఎట్టయ్య, వేముల అనిల్ ,బండారి నరసింహారెడ్డి, కొడితల నాగరాజు, మర్రి వెంకటేశం, ఆవుల స్వామి, పోలపాక చమ్మయ్య, బాల శంకర్, సత్యనారాయణ, అంజయ్య భూపాల్ పాల్గొన్నారు.

### నిరుపేద విద్యార్థినికి చేయూత



ఆర్థికసాయం అందిస్తున్న సభ్యులు

**మోత్కూరు :** మున్సిపల్ కేంద్రంలోని కొత్త బస్టాండ్‌కు చెందిన వయ్య యేసోబు రెండేళ్ల క్రితం గుండె పోటుతో మృతి చెందాడు. అతడి కుమార్తె ప్రవల్లిక బీఎస్సీ నర్సింగ్ చదువు కోసం ఆర్థిక ఇబ్బందులు పడుతుండగా మన మోత్కూరు వాట్సాప్ గ్రూపు అండగా నిలిచింది. మంగళవారం రూ.30 వేల చెక్కును గ్రూప్ సభ్యులు ప్రవల్లికకు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కారుపోతుల శిరీష్‌శ్రీనివాస్, వాట్సాప్ గ్రూపు ప్రతినిధులు దబ్బెటి సోంబాబు, గందం శ్రీనివాసరావు, కారుపోతుల వెంకన్న, పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, మెట్టు మంగేష్, గాదె వెంకటేశ్వర్లు, మర్రి జయశ్రీ, రాంప్రసాద్, అల్లాడి సోమేశ్వర్ గుప్తా, మొరిగాల శ్రీనివాస్, కోమటి జనార్దన్, నరేందర్ పాల్గొన్నారు.

### నరేంద్ర మోదీ చిత్రపటానికి పాలాభిషేకం

**గుండాల :** మహిళా రిజర్వేషన్ బిల్లు కోసం క్యాబినెట్ ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం ప్రధాన మంత్రి నరేంద్రమోదీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షురాలు పద్మ, బీజేపీ మండల అధ్యక్షుడు మరాటి బీరప్ప, విజయ్‌రెడ్డి, గంగాపురం రమేష్, మల్లేష్, ప్రభాస్‌రాజ్, నాగరాజు, అరవిందు, వినయ్ పాల్గొన్నారు.

### గ్రామ సభల్లో లబ్ధిదారులను ఎంపిక చేయాలి

**గుండాల :** తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారులను గ్రామ సభలు నిర్వహించి ఎంపిక చేయాలని సీపీఎం మండల కార్యదర్శి మద్దెపురం రాజు డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని అనంతారం గ్రామంలో దళిత సంఘాల ఆధ్వర్యంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవనం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. రాజకీయ నాయకుల జోక్యంతో బీఆర్‌ఎస్ కార్యకర్తలకే పథకాల అందుతున్నాయన్నారు. కార్యక్రమంలో బత్తుల శ్రీను, గ్రామస్తులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

**సంక్షేమ పథకాల అమలులో రాజకీయ జోక్యం తగదు**

**మోత్కూరు :** సంక్షేమ పథకాల అమలులో రాజకీయ జోక్యం తగదని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లు యాదగిరి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రకటించిన దళిత బంధు, బీసీ బంధు, మైనార్టీ బంధు, గృహలక్ష్మి పథకాలు బీఆర్‌ఎస్ బంధుగా మారాయన్నారు. అధికార యంత్రాంగంతో అర్హులైన లబ్ధిదారులను గ్రామ సభలలో ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, నాయకులు మెతుకు అంజయ్య పాల్గొన్నారు.

# వేళకు రాని బస్సులు!

- గంటల తరబడి ప్రయాణికుల ఎదురుచూపులు
- స్టేజీల వద్ద వసతుల లేమి
- ఎండ, వానలోనే బస్సుల కోసం నిరీక్షణ
- పట్టించుకోని అధికారులు



ఆర్టీసీ బస్సు కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

**ఆత్మకూరు(ఎం) :** ఆర్టీసీ బస్సులు సకాలంలో తిరగడం లేదు. దూర ప్రాంతాలకు వెళ్లాలంటే ప్రయాణికులు పడుతున్న బాధలు అన్నీఇన్నీ కావు. కాలినడకన వెళ్లడమా, బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షించడమో జరుగుతుంది. సమస్యను ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ప్రయాణికులు వాపోతున్నారు.

**బస్సులున్నా ఇబ్బందులే..**

ఆత్మకూరు(ఎం), కప్రాయపల్లి, రహీంఖాన్‌పేట, సర్వేపల్లి, రాయిపల్లి, తిమ్మాపురం క్రాస్ రోడ్డు, కొండాపురం, ముత్తిరెడ్డిగూడెం, కాటేపల్లి స్టేజీల వద్ద ప్రయాణికులు గంటల తరబడి వేచి చూడక తప్పని పరిస్థితి నెలకొంది.స్టేజీల వద్ద షెల్టర్లు, నీటి వసతి కూడా లేకపోవడంతో ఎండకు ఇబ్బంది పడుతున్నారు. రెండు గంటలు నిరీక్షించినా బస్సులు రాకపోవడంతో ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు. ఆత్మకూరు(ఎం) మండల కేంద్రం మీదుగా తొర్రూరు, సూర్యాపేట, మహబూబాబాద్, హైదరాబాద్ – 2, యాదగిరిగుట్ట డిపోలకు చెందిన సెమి లగ్జరీ, డీలక్స్, ఎక్స్‌ప్రెస్, ఆర్డినరీ బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. తొర్రూరు, సూర్యాపేట, మహబూబాబాద్, తిరుమలగిరి, నుంచి మోత్కూరు, ఆత్మకూరు(ఎం) మీదుగా నేరుగా హైదరాబాద్, జగద్గిరిగుట్టకు బస్సులు నడుస్తున్నాయి.

**ఆర్డినరీ బస్సుకు ఎక్స్‌ప్రెస్ చార్జీ**

గతంలో ఎక్స్‌ప్రెస్, సెమిలగ్జరీ, సూపర్‌డీలక్స్‌కు వేర్వేరుగా రంగులు ఉండేవి. పల్లెవెలుగు బస్సులను ఎక్స్‌ప్రెస్ బోర్డులతో నడుపుతున్నారు. ప్రయాణికులు ఆర్డినరీ బస్సు అనుకుని ఎక్కిన తర్వాత ఎక్స్‌ప్రెస్ టికెట్ చార్జి వేస్తుండటంతో ప్రయాణికులు లబోదిబోమంటున్నారు.

**బస్సుల సంఖ్య పెంచాలి**



కుటుంబ సభ్యులతో హైదరాబాద్ వెళ్దామని ఆత్మకూరు(ఎం) స్టేజీ వద్ద నిలుచున్నాము. సుమారు 10గంటల నుంచి 12గంటల వరకు ఉన్నాము. ఏ ఒక్క బస్సు రాలేదు. దీంతో కారు అద్దెకు తీసుకుని వెళ్లాల్సివచ్చింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి బస్సుల సంఖ్య పెంచాలి.

– లోడి శ్రీనువాస్, ఆత్మకూరు(ఎం)

**ఆర్డీనరీ బస్సు అనుకుని ఎక్కాను**



మోటకొండూరు మండలం కాటెపల్లికి పని నిమిత్తం వెళ్తున్నాను. రహీంఖాన్‌పేట దగ్గర బస్సు ఎక్కాను. ఆర్డీనరీ బస్సు అనుకుని ఎక్కాను. ఎక్కిన తర్వాత ఎక్స్‌ప్రెస్ బస్సు అని కండక్టర్ చెప్పడంతో మోత్కూరు నుంచి భువనగిరి టికెట్ రూ.75లది ఇచ్చాడు. కాటెపల్లికి ఆర్డీనరి చార్జీ రూ.30లే ఉంటుంది.

– బొంగు రమేష్, రహీంఖాన్‌పేట

**బస్సులు నిలపడం లేదు**



అధికారులు ఎక్స్‌ప్రెస్ బస్సుల సంఖ్యను పెంచి ఆర్డీనరి బస్సుల సంఖ్యను తగ్గించారు. ఎక్స్‌ప్రెస్ బస్సులు కప్రాయపల్లి, రహీంఖాన్‌పేట, రాయిపల్లి స్టేజీల వద్ద ఆపడం లేరు. ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఆర్డీనరి బస్సుల సంఖ్యను పెంచి ఆయా స్టేజీల వద్ద నిలిపేలా చర్యలు చేపట్టాలి.

– బొట్టు శైలజ, కప్రాయపల్లి

## సమస్యల పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే



కుంట అలుగును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

**చౌటుప్పల్ :** గ్రామాల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్నకొండూర్ గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఇటీవల చేపట్టిన అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయిస్తామన్నారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేయాలని అన్నారు. ఆయన వెంట సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల, గ్రామ అధ్యక్షులు గిర్కటి నిరంజన్‌గౌడ్, చెక్క శ్రీనివాస్, ఆర్‌ఎస్‌ఎస్ జిల్లా డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్, బీఆర్‌ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జెజెరెడ్డి, యోగానందం, బోరెం ప్రకాష్‌రెడ్డి, బక్క శంకరయ్య, బోయిని నర్సింహ బండ్ల భాగ్యమ్మ, శ్రీకాంత్, దోర్నాల సత్తిబాబు, శివకుమార్, జంగయ్య, నరేష్, మధు, శివ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**యాదగిరిగుట్ట:** అన్నివర్గాల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలం సాధువెల్లి, చిన్నకందుకూర్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు పల్లపు అయిలయ్య, కొరటూరు నర్సయ్య, దొడ్డి రాజు, గౌడ మల్లేష్, ఇంజ రవీందర్‌లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్‌ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు దొంతెనం లక్ష్మయ్యగౌడ్, కట్ట మల్లేశం, ఎంపీటీసీ ఎర్ర పోశయ్య, మాజీ సర్పంచ్ గుజ్జుక ఎల్లుబాయి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నేతి నర్సింహరెడ్డి, భీమగాని నర్సింహగౌడ్, మాజీ సర్పంచ్ నమిలే పాండు, గవ్వల రాములు, దూసరి కృష్ణ, బీమగాని ముత్తయ్య, దొడ్డి శ్రీశైలం పాల్గొన్నారు.

### కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మరు

**మోత్కూరు :** కాంగ్రెస్‌ను తెలంగాణ ప్రజలు నమ్మరని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు మర్రి అనిల్‌కుమార్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ రోజు రోజుకూ దిగజారుడు రాజకీయాలు చేస్తుందన్నారు. జాతీయ స్థాయి పార్టీకి జాతీయ విధానమే ఉండాలన్నా రు. సమావేశంలో నల్ల ప్రభాకర్, శ్రీను, రఘువర్ధన్ రావు, దేవా, నర్సింహ, సోమయ్య పాల్గొన్నారు.

### చెక్కుల పంపిణీ

**బీబీనగర్:** మండలంలోని బీబీనగర్, కొండమడుగు గ్రామాలకు చెందిన పలువురికి మంజూరైన చెక్కులను సోమవారం ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భాగ్యలక్ష్మిశ్రీనివాస్, అక్బర్, సుదర్శన్ రెడ్డి, మొయిన్, శ్రీనివాస్, పెంటయ్య, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలను రెగ్యులరైజ్ చేయాలి



ఆలేరురూరల్ : బోనాలు ఎత్తుకుని ర్యాలీ నిర్వహిస్తున్న అంగన్‌వాడీలు



భూదాన్‌పోచంపల్లి : వినతిపత్రం అందజేసి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ టీచర్లు

**ఆలేరురూరల్ :** అంగన్‌వాడీ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని సీఐటీయూ జిల్లా నాయకుడు మోరిగాడి రమేష్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా నుండి తహసీల్దార్ కార్యాలయం వరకు బోనాలతో ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు ఎంఎ ఎక్బాల్, జూకంటి పౌల్, మల్లేషం, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, కొరుటూరి భాలమణి, విజయ, మంజుల, శారద, సంపూర్ణ, ఉపేంద్ర, సరిత, లక్ష్మి పాల్గొన్నారు.

**అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలి**

**బొమ్మలరామారం :** అంగన్‌వాడీలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ఆ సంఘం జేఏసి నాయకులు అన్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన సమ్మె కొనసాగుతుంది. సమ్మె శిబిరంలో సోమవారం ఏర్పాటు చేసిన గణపతి విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కరుణ, తేజ, రమాదేవి, మంజుల, సుల్తానా, పద్మ, సక్కుబాయి పాల్గొన్నారు.

**అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి**

**రాజాపేట :** అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బూర్గు స్వప్న అన్నారు. తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మెలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా బోనాలతో ర్యాలీగా తహసీల్దార్ కార్యాలయం వరకు తరలివెళ్లారు. సమ్మెకు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్‌కుమార్ సంఘీభావాన్ని తెలియజేశారు.

**రామన్నపేట :** అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం మండలకార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం డిమాండ్ చేశారు. అంగన్‌వాడీ ఉద్యోగులు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెలో బాగంగా బోనాలతో ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు వేముల సైదులు, గంటిపాక శివకుమార్, బాదె మంజుల, గట్టు లలిత, సమత, స్వరూప, బద్రున్నిసాబేగం, కవిత, శోభ, వసంత, సుశీల, అనిత, నాగమణి, ధనమ్మ, పూలమ్మ, యాదమ్మ పాల్గొన్నారు.

**బీబీనగర్:** తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా అంగన్‌వాడీలు వంటవార్పు చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు గాడి శ్రీనివాస్, షాహెదాబేగం, ధనలక్ష్మి, రాజ్యలక్ష్మి, నాగలక్ష్మి, బాలమణి, పద్మ పాల్గొన్నారు.

**భూదాన్‌పోచంపల్లి :** తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ టీచర్లు చేపట్టిన సమ్మె మంగళవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా మంగళవారం తహసీల్దార్ కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి తమ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సునంద, వసంత, జంగమ్మ, రుక్మిణి, పారిజాత, మంజుల, అన్నపూర్ణ, స్వప్న, కల్యాణి, హేమలత, పద్మ, మంగ, చంద్రకళ పాల్గొన్నారు.

## మట్టి గణపతి విగ్రహాల పంపిణీ




భువనగిరి : మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేస్తున్న భారత్ సేవా ఫౌండేషన్ సభ్యులు

**భువనగిరి :** పట్టణంలోని రైతు బజార్ వద్ద ఉషోదయ భారత్ సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉచితంగా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హరిబాబు, నవీన్, ఉమా మహేశ్వర్, లక్ష్మారెడ్డి, వేణుమాధవ్, కన్నయ్య, సత్యనారాయణ, మల్లేష్, పరుష్‌రామ్ పాల్గొన్నారు.

**మోత్కూరు :** మున్సిపల్ కేంద్రంలో పద్మశాలీ సంఘం, మహిళా విభాగం, పట్టణ పద్మశాలీ సంఘం, రహీంఖాన్‌పేట చేనేత సహకార సంఘం సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తా, గాంధీ విగ్రహాల వద్ద ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాశికంటి లక్ష్మీనర్సయ్య, రాములు, గుండు ప్రసాద్, రేగోటి ఉషారాణి, జ్యోతి, సుజాత, ధనమ్మ, సత్యనారాయణ, యాదగిరి, రవీందర్, నర్సయ్య, యాదగిరి, నారాయణ, ముశం శ్రీనివాస్, మురళీ పాల్గొన్నారు.

**సంస్థాన్ నారాయణపురం:** మండల కేంద్రంలో కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎస్‌వి రాఘవేంద్ర, ఫౌండేషన్ సభ్యులు కార్తీక్, గంగపురం సాయి, ఏపూరి సతీష్ , సిలివెరు సైదులు, బైకాని నరేందర్, నాగరాజు, భాను, నవీన్, గిరి, చరణ్, రామకష్ణ, పవన్, గణేష్ పాల్గొన్నారు.

### న్యాయం చేయాలని ధర్నా



తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న బాధిత కుటుంబ సభ్యులు

**ఆలేరురూరల్ :** తన భర్త పేరుపై ఉన్న భూమిని తన పేరుపై మార్చి న్యాయం చేయాలని కోరుతూ తన కుమారులు, కుమార్తెలతో కలిసి మంగళవారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త రామచంద్రా రెడ్డి రుమీద సర్వేనంబర్ 96/ఈ గల భూమిలో 3 ఎకరాల ఉందని తెలిపారు. తన భర్త మరణించి ఏళ్లు గడుస్తున్న తన పేరు మీద భూమి మార్పిడి చేయడం లేదని ఆరోపించారు. న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని తెలిపారు. ఈ విషయమై తహసీల్దార్ శ్రీనివాస్‌రెడ్డిని ఫోన్ ద్వారా సంప్రదించగా అతను అందుబాటులోకి రాలేదు.

### ఆర్థికసాయం అందజేత

**భూదాన్‌పోచంపల్లి :** మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన కందుకూరి గణేశ్ సోమవారం అనారోగ్యంతో మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు వాకిటి జంగారెడ్డి మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సంతాపం తెలిపారు. అనంతరం మృతుడి కుటుంబానికి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో దోసపాటి కృష్ణ, నర్సింహ, కొయ్యడ బాలరాజు, లింగాల ఊశయ్య, మల్లయ్య, రాజు, మల్లేశ్, శ్రీకాంత్, బాలయ్య, రమేశ్, లింగస్వామి, శంకర్, సత్తయ్య పాల్గొన్నారు.

**బీబీనగర్:** కాలుకు గాయం కావడంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండలంలోని కొండమడుగు గ్రామానికి చెందిన గట్టిరెడ్డి నరేష్‌ను మంగళవారం బీఆర్‌ఎస్ నాయకుడు వాకిటి చంద్రశేఖర్ రెడ్డి పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. గ్రామంలోని శివ గంగపుత్ర యూత్ ఆధ్వర్యంలో నెలకోల్పిన గణపతి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిరణ్‌కుమార్, అంజి, మహేష్‌గౌడ్, చక్రవర్తి, రమేష్, వినోద్, ప్రవీణ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వాడవాడలా కొలువుదీరిన గణనాథులు

జిల్లావ్యాప్తంగా సోమవారం వినాయక చవితి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. వాడవాడలా వివిధ రూపాల్లో ఉన్న వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. – సాక్షి నెట్‌వర్క్



భువనగిరి : హన్మాన్‌వాడలో గణపతి పూజలో పాల్గొన్న యువకులు



భువనగిరి : విద్యానగర్‌లో ప్రతిష్ఠించిన గణపయ్య



భువనగిరి : మీనానగర్‌లో ఏర్పాటు చేసిన గణపతి మండపం



బొమ్మలరామారం : చీకటిమామిడిలో ..



చౌటుప్పల్ : ఆంజనేయస్వామి దేవాలయంలో ..



ఆత్మకూరు(ఎం) : శ్రీరామలింగేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న భక్తులు



బీబీనగర్: నెమురగొములలో పూజలు నిర్వహిస్తున్న నాయకులు, భక్తులు



యాదగిరిగుట్ట : గణపతి పూజలో పాల్గొన్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



చౌటుప్పల్ : దండుమల్కాపురంలో గణపతి పూజలో పాల్గొన్న భక్తులు



రాజాపేట : గణపతికి పూజలు చేస్తున్న గణేష్ యూత్ సభ్యులు



భూదాన్‌పోచంపల్లి : నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో..



మోత్కూరు : పూజలు చేస్తున్న భక్తులు



రామన్నపేట : కక్కిరేణిలో..



సంస్థాన్ నారాయణపురంలో..

## సంక్షిప్త సమాచారం

**గ్రామ సభల్లో దళితబంధు లబ్ధిదారులను ఎంపిక చేయాలి**

**ఆత్మకూరు(ఎం):** గ్రామ సభలు నిర్వహించి దళిత బంధు లబ్ధిదారులను ఎంపిక చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లబ్ధిదారుల ఎంపికలో రాజకీయ జోక్యం కారణంగా ని రుపేదలు దళితబంధుకు దూరమవుతున్నారన్నారు.

**పశు వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి**

**రామన్నపేట :** ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నీర్నెముల సర్పంచ్ ముత్యాల సుజాత, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్ కోరారు. మంగళవారం నీర్నెముల గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీఎ ఏడీ పాశం శ్రీనివాస్‌రెడ్డి, ఏడీ సంజీవరావు, మండల వైద్యాధికారులు శ్రీధర్‌రెడ్డి, శాంతిబాబు, యాదయ్య, శ్రీనివాస్, నరేష్, భాను, రాజేందర్, గోపాలమిత్రలు సురేష్, నర్సింహ, మల్లేష్, ముత్తయ్య, పాలసంఘం చైర్మన్ వరమ్మ పాల్గొన్నారు.

**22న హుండీ లెక్కింపు**

**చౌటుప్పల్ :** మండల పరిధిలోని దండుమల్కాపురంలోని ఆంథోల్ మైసమ్మ దేవాలయ హుండీని ఈ నెల 22న లెక్కించనున్నట్లు దేవాలయ కార్యనిర్వహణాధికారి మోహన్‌బాబు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

**'స్వచ్ఛత హీ సేవ'పై అవగాహన ర్యాలీ**

**గుండాల :** స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ర్యాలీ చేపట్టారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఐతరాజు గిరివర్ధన్, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఏఎస్ఎం స్వర్ణలత, ఎస్ఎంసీ చైర్మన్ అబ్బాస్, కొమ్ము పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట రూరల్:** మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు వంటేరు సువర్ణ, తోటకూరి బీరయ్య, కర్రె వెంకటయ్య, కుండె పద్మ, మొగిలిపాక తిరుమల, బీమగాని రాములు తదితరులు పాల్గొన్నారు.

### డంపింగ్‌యార్డు పరిశీలన

**బొమ్మలరామారం :** మండలంలోని సోలీపేట్ గ్రామంలోని చెత్త డంపింగ్ యార్డును మంగళవారం ఎంపీడీఓ సరిత పరిశీలించారు. గ్రామంలో సేకరించిన చెత్తను పలు విభాగాలుగా విభజించి చెత్త నుంచి సంపద సృష్టించవచ్చన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ పూడూరి నవీన్ గౌడ్ ఉన్నారు.

### సర్పంచ్‌కు సన్మానం

**ఆత్మకూరు(ఎం):** స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్–2023లో జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు అందుకున్న సర్పంచ్ జన్నాయికోడె నగేష్‌ను మంగళవారం వార్డు సభ్యులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నవ్య, కార్యదర్శి ఆనంద్‌కుమార్, మాజీ సర్పంచ్ లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

**పూర్ణచందర్‌రాజుకు..**

**ఆత్మకూరు(ఎం) :** మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పీటీసీ, బ్రిలియంట్ స్కూల్ కరస్పాండెంట్ పూర్ణచందర్‌రాజును మంగళవారం ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రంధాలయ సంస్థ జిల్లా చైర్మన్ జడల అమరేందర్ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా చైర్మన్ అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.